# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

ఆదివారం 11, మే 2025 | 16 పేజీలు






3రోజులలో మస్తానీకుంటకు


## నీరు విడుదల

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి

2వ పేజీలో...





వార్త ఎఫెక్ట్

# ఉలిక్కిపడ్డ.. ఖాకీ

## పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశం అయిన వార్త కథనం

- నిఘా వర్గాల చిట్టాలో ఉన్న అసలు దొంగ ఎవరు...?
- సుమోటో కేసు పెడతా అంటున్న ఓ ఆఫీసర్...?
- ప్రభాత వార్త ప్రతినిధులకు ఆ శాఖ నుండి వరుసగా ఫోన్లు
- ఈ వార్త మా గురించేనా అంటూ పలువురు ఆరా...?
- సమాచారం సేకరణలో వేగం పెంచిన నిఘా వర్గాలు
- నిఘా వర్గాలు ఇచ్చే సమాచారం పైనే పోలీస్ బాస్ చర్యలు...?

భద్రాద్రికొత్తగూడెం బ్యూరో ప్రభాతవార్త, ప్రతినిధి :

శుక్రవారం ప్రభాతవార్త దినపత్రికలో వచ్చిన "ఖాకీ నీడలో... పేకాట పాపారావులు"... కథనం జిల్లా పోలీసు వర్గాల్లో కలకలం రేపింది. కొద్దిరోజుల క్రితం ఏసీబీ అధికారులకు చిక్కిన పోలీసు అధికారుల తీరుతో జిల్లాలో అంతర్గత బదిలీలు చేసి ఆ నష్టాన్ని భర్తీ చేసే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేసింది. ఏసీబీ అధికారులకు లంచావతారాలు చిక్కిన ఘటన నుండి ఆ శాఖ తేరుకోకముందే మరో ఖాకీ అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ వచ్చిన కథనంపై జిల్లా పోలీసు బాస్ ఆరా తీస్తున్నట్లు వినికిడి. ఈ క్రమంలో ఈ వార్త కథనంతో పేకాట పాపారావులకు అండగా నిలుస్తున్న ఖాకీ ఎవరా అంటూ... మరింత సమాచారం సేకరించాలని నిఘా వర్గాలను ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే... భుజాలు తడుముకున్నట్లుగా ప్రవర్తిస్తున్న ఓ అధికారి వ్యవహార శైలి పలు అనుమానాలకు దారితీస్తుంది. శుక్రవారం ప్రభాత వార్త దినపత్రికలో వచ్చి న "ఖాకీ నీడలో... పేకాట పాపారావులు..." కథనం పై మీడియా ప్రతినిధులపై "సుమోటో కేసులు" పెడతా అంటూ చరవాణిలో ఆయన మాట్లాడడంతో మీడియా

2 లో..



# కగార్‌కు తాత్కాలిక.. బ్రేక్

## కరిగుట్టల నుండి వెనుదిరిగిన బలగాలు

- ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం
- వాహనాల్లో భారీగా తరలిన సిఆర్పీఎఫ్ కోబ్రా బలగాలు
- పాక్ సరిహద్దు ప్రాంతాలలో అదనపు బలగాలు
- రంగంలోకిఫార్వర్డ్ బేస్‌లో రిపొర్టు చేయాలని ఆదేశాలు..
- కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టులు
- ఊపిరి పీల్చుకున్న ఆదివాసీ ప్రజానికం..

చర్ల : మే 10, ( ప్రభాతవార్త )

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న ఆపరేషన్ కగార్ కు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు తెలిసింది. తెలంగాణా చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో గత 20 రోజులుగా జరుగుతున్న ఆపరేషన్ కర్రిగుట్టలకు కేంద్ర ప్రభుత్వం సుమారు 10 వేల మందితో మావోయిస్టుల అణిచివేత లక్ష్యంగా విశృత సెర్చ్

2వ పేజీలో...

## సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ

కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:

సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని శనివారము ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి విచ్చేసారు. డైరక్టర్(ఈ ఎం) డి.సత్య నారాయణ రావు, డైరక్టర్(పా) పి పి కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ఎంపీ రఘురామి రెడ్డి



6వ పేజీలో...

డైరక్టర్(పా)తో నూతన బొగ్గు గనుల ప్రారంభం, సింగరేణి ప్రధాన



## ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన డైరెక్టర్(పా)

కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్ గా నిలిచిన ఐదుగురు ఎస్ఎస్‌సీ విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ శితి జూ మరియు, సొసైటీ అధ్యక్షులు శ్రీ రీ. వెంకటేశ్వర్లు గారు అభినందించారు.

6వ పేజీలో...




# కగార్‌కు తాత్కాలిక బ్రేక్

(మొదటి పేజీ తరువాయి..)

ఆపరేషన్ చేపట్టింది. ఈ ఆపరేషన్ లో మునుపెన్నడూ లేని విధంగా సిఆర్పీఎఫ్ కోబ్రా బలగాలను రంగంలోకి దింపింది. దీంతో గత కొద్దిరోజులు సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బచావో కర్రిగుట్టలు ఆపరేషన్ చేపట్టిన మూడువారాల వ్యవధిలో 30 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి. ఆపరేషన్ ఉధృతంగా సాగుతున్న తరుణంలో పహల్గా లో ఉగ్రమూకలు 24 మంది పర్యాటకులను హతమర్చిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ను చేపట్టింది. ఈ క్రమంలో భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు నెలకొని గత మూడురోజులు సరిహద్దులో యుద్ధం జరుగుతుంది. దీంతో పాక్ సరిహద్దు రాష్ట్రాలైన జమ్ము కాశ్మీర్ గుజరాత్ రాజస్తాన్ పంజాబ్ ప్రాంతాలలో అదనపు బలగాలను రంగంలోకి దింపేందుకు కేంద్ర బలగాలు ( సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సిఆర్పీఎఫ్ బలగాలను వెనక్కి రప్పింస్తుంది. ఇప్పటికే కేంద్ర హోంశాఖ రక్షణ శాఖలను అదేశాలు అందుకున్న బలగాలు హుటాహుటిన బయలుదేరారు. చత్తీస్‌గఢ్ తెలంగాణాలోని ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు ఎఫ్ ఒ బి ( ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్ )లలో ఉన్న బలగాలను సైతం సరిహద్దు ప్రాంతాలకు రప్పిస్తున్నట్లు సమాచారం. కాగా కర్రిగుట్టల్లో ఉన్న బలగాలను విడతల వారిగా వెనక్కి రప్పిస్తున్నట్లు సమాచారం..

అయితే ఇది తాత్కాలిక విరామంగానే కన్పిస్తుంది. దేశ సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితుల దృష్ట్యా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.. మరో వైపు మావోయిస్టుల తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో ఆరు నెలలపాటు కాల్పుల విరమణ పాటిస్తామని తెలిపారు. అయితే దండకారణ్యంలో కొద్దిరోజుల పాటు తుపాకీ చప్పుల్లు వినిపించవు అన్న సంతోషం అదివాసీ ప్రజానికంలో నెలకొంది..

# ఉలిక్కిపడ్డ ఖాకీ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతినిధులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు.

ఈ కథనంపై పినపాక నియోజకవర్గంలో ఉన్న ఆ శాఖ అధికారులు అప్రమత్తమై తమ స్టేషన్ పరిధిలో ఏం జరుగుతుందో అని సమాచారం సేకరించే పనిలో ఉంటే ఆయన మాత్రం ఈ కథనం నా గురించి రాశారా అని గుచ్చి గుచ్చి ఆరా తీయడంలో మర్మమేమిటో నిఘా వర్గాలే తేల్చాలి. పినపాక నియోజకవర్గంలో మూడు ముక్కలాట జోరుకు, అక్కడ పేకాట అడ్డాలకు కింగ్... ఎవరు అనే విషయంపై ఇప్పటికే నిఘా వర్గాలు సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది.

కనిపించని ఆ నాలుగో సింహం కరప్షన్ పై నిఘా వర్గాలు ఇప్పటికే సేకరించిన కొంత సమాచారం జిల్లా పోలీస్ బాస్‌కు చేరవేసినట్లు సమాచారం. ఆ ఖాకీ కరప్షన్ పై దృష్టి సారించిన జిల్లా పోలీస్ బాస్.. కాసుల కోసం కర్తవ్యం మరచిన ఈ ఖాకీ కథ చివరికి ఏ మలుపు తిప్పుతారో వేచి చూడాల్సిందే...

# 3రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

ఖమ్మం కార్పొరేషన్ మే 10 ప్రభాతవార్త



మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెవల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్దప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఇఇ అనన్య, డిఇ యూస్ఫ్, ఏడిఏ వెంకటేశ్వర రావు మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంకోసం పోరాడిన వీరజవాన్లకు ప్రత్యేక పూజలు



నెల్లికుదురు, మే 10, ప్రభాతవార్త

కాశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదుల చర్య వలన ఎర్పడ్డ భారత్..పాక్ యుద్దంలో భాతరదేశం తరువున విరోచితంగా, అతిభయంకంగా పోరాడి శత్రుదేశం పాక్‌కు బుద్ధిచెప్పిన వీరజవాన్లకు మండల కేంద్రానికి చెందిన ఆంజనేయస్వామి ఆలయంలో నెల్లికుదురు గ్రామప్రజల పక్షాన ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బిజెపి నాయకులు బీరవెల్లి సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చంద్రప్రకాష్ శర్మ, పలువురు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంకర పోశారు సిసి రోడ్డు నిర్మాణం మరిచారు

తొర్రూరు, మే 10, ప్రభాతవార్త

తొర్రూరు పట్టణ కేంద్రంలో పాలక వర్గం నిర్లక్ష్యంతో సీసీ రోడ్డును ఏర్పాటు చేయకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు పూర్తి వివరాల్లోకి వెళ్లితే తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్‌లోని స్థానిక బీరప్ప నగర్ లో ఉన్నటువంటి రోడ్డు నెంబర్ 10లో మున్సిపల్ శాఖ అధికారులు, గత పాలకవర్గం సిసి రోడ్లను ఏర్పాటు చేయగా 100 మీటర్ల సిసి రోడ్డు పాయకుండా కంకర పోసి నిర్లక్ష్యం వహించడంతో ఆ కాలనీవాసులు ఇంటి నుండి బయటికి వెళ్లాలంటే కంకర భయంతో బయటికి పోతున్నారని, అదేవిధంగా ఆ కంకర వాళ్లకు గుచ్చుకొని ప్రమాదాలకు గురి అవుతున్నామని వాపోతూ అటుగా వెళ్లే పాదాచారులకు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది అవుతుందని కొన్ని సందర్భాలలో పోసిన కంకరపై వాహనదారులు తన వాహనాలతో కిందపడి ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం ఉన్నాయని, చిన్న పిల్లలు పోసిన కంకరపై నడవడంతో కిందపడి చేతులు కాళ్లు విరిగిన సందర్భాలు ఉన్నాయని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి మిగిలి ఉన్న 100 మీటర్ల సిసి రోడ్డు పనులను తక్షణమే చేపట్టి ఆ కాలనీవాసులను ప్రమాదాల నుండి కాపాడాలని సంబంధిత అధికారులను కోరుచున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో గోల్మాల్...!

**మా స్థలంలో పోస్తూనే కాంటా**
**అధికారులకు విన్నవించిన మాకు**
**ఏమీ తెలియదు అంతా వాళ్ళ ఇష్టం**
**కాంటాలు కావట్లేదని ఎమ్మెల్యేకు**
**మొరపెట్టుకున్న ఫలితం శూన్యం**

దంతాలపల్లి మే 10 ప్రభాతవార్త



పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణలో సరైన పద్ధతులు, మౌలిక సౌకర్యాల నిర్వహణ పాటించకపోవడంతో బాధిత రైతులు ఆవేదన చెంది ఉరుములతో కూడిన మబ్బులకి బయందోళన చెందుతున్న రైతులు. మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో ఈ దుస్థితి నెలకొంది. నెల రోజులు అయినా తాము తెచ్చిన ధాన్యం కాంటాలు కాకుండా ముదుపులు ఇచ్చిన వారికి కాంటాలు నిర్వహిస్తున్నారని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకి విన్నవించిన ఫోన్ లిఫ్ట్ చేయకుండా.. అంతా నిర్వాహకులదే మాదేమీ లేదని వ్యవహరిస్తున్నారు. ఎండాకాలం అయినప్పటికీ వాతావరణ మార్పులు ఊహించని విధంగా రావడంతో అకాల వర్షం ఈదురుగాలులతో ఎప్పుడు ఏమవుతుందో నని ఎదురుచూస్తున్న అన్నదాతలకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సరైన పద్ధతులు పాటించకుండా వ్యవహరించడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో ఇలాంటి సమస్యలు పోటు చేసుకున్న ఘటనను ఎవరు ప్రశ్నించక పోకపోయినప్పటికీ రెండు కిలోలు ధాన్యాన్ని అదనంగా తీస్తున్నారని చెప్పకనే చెబుతున్నారు. ప్యాడి క్లీనర్లు, ఉన్నప్పటికీ అందులో పోసి కూలీలతో ఖర్చయ్యే బదులు కిలో పోయిన పర్వాలేదని విసిగి చెందిన రైతులు ఒక కిలో వదిలి పెడుతుంటే నిర్వాహకులు మరో కిలో అదనంగా రైతుల వద్ద నుంచి బస్తాకు తీస్తూ దోపిడికి గురి చేస్తున్నారు. ఇష్టారీతిగా కొనుగోలు సెంటర్లు నిర్వహించడంతో విసిగి చెందిన రైతులు ప్రభుత్వ తీరును శనివారం ఒ బాధిత రైతు తనకన్న వెనకాల వచ్చిన పేరు ఉన్న వ్యక్తులకు పదార్థాలు ఇస్తున్నారని బస్తాకు దారం సైతం తామే తెచ్చుకుంటున్నామని వద్దు ఆరబోసే స్థలంలో ప్రదేశాన్ని శుభ్రం చేసుకున్నామని ఇన్ని చేస్తున్న తమకు సీరియల్ ప్రకారం కాంటాలు కాకుండా పైరవీలు చేస్తూ అదనపు గోల్మాల్ కు పాల్పడుతున్నారని బాధితులు ఆందోళనలు చెంది. ప్రభాతవార్త రిపోర్టర్ కు తమ సమస్యలను వెళ్లబోసుకున్నారు. అధికారులు నిత్యం సందర్శనలు, తనిఖీలు చేస్తున్నప్పటికీ కింది స్థాయిలో పేద రైతులకు న్యాయం జరగడం లేదని చెపుతున్నారు. నిర్వాహకులు బాధిత రైతులు గ్రామస్తులు వచ్చి సీరియల్ ప్రకారం చేయాలని ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బాధిత రైతు వేడుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా ఇలాంటి గోల్మాల్ వ్యవహారాలు కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేయకుండా చూడాలని బాధిత రైతులు వాపోతున్నారు. జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి ప్రగతి శీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు: ఏ. ప్రవీణ్ వరి కోత అయిన తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టి నెలరోజులు అవుతుంది ఇప్పటివరకు ధాన్యం తూకం వేయలేదు. తమ భూమిలో వడ్లు పోయలేదని నిర్వాహకులు జాప్యం చేస్తున్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని కోరుతున్నాను.

# రెండవ రోజు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్

కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:

రెండవ రోజు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) హోరాహోరీగా సాగింది. రెండవ రోజు మొదటి మ్యాచ్ కార్పొరేట్ టీం తో కొత్తగూడెం రీజియన్ టీం తలపడటం జరిగింది. ముందుగా కొత్తగూడెం రీజియన్ టీం బ్యాటింగ్ చేసి 15 ఓవర్లకు 129 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక కార్పొరేట్ టీం 7 వికెట్లు కోల్పోయి 130 పరుగులు సాధించి విజయం సాధించింది. రెండో మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీంతో రామగుండం రీజియన్ టీం తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 7 వికెట్ నష్టపోయి105 పరుగులు చేయగా రామగుండం రీజియన్ టీం మూడు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసి విజయం సాధించింది. మూడో మ్యాచ్ కార్పొరేట్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడగా మొదటిగా బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి రీజియన్ టీం ఐదు వికెట్ కోల్పోయి 158 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కార్పొరేట్ టీం బ్యాటింగ్ కు రావాల్సి ఉంది.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## -ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

*కాటారం, మే 10, ప్రభాతవార్త*

కార్మిక వ్యతిరేఖ నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపునిచ్చిందని, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, సంఘాల పిలుపు మేరకు కాటారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బంధు సాయిలు మాట్లాడుతూ..ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని, ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం 20న జరిగే సమ్మెకు సమయత్వం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తున్నదన్నారు. కార్మిక వర్గం




సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడుల అమలు ఐదు సంవత్సరాల ఆలస్యమైనా ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తున్నారన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నదన్నారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించిందన్నారు. ఉమ్మడి బేర సారాల హక్కులను తొలగించి వాటిని బిఎన్ఎస్ చట్టం ద్వారా నాన్ బెయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగులు, కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ తుంగలోకి తొక్కుతున్నారన్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులు రూపొందించారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడుల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అందుకే నాలుగు లేబర్ కోడులని తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, సిఐటియు జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సురేందర్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఫ్రీజింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలి

## -దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్

*కాటారం, మే 10, ప్రభాతవార్త*

ఫ్రీజింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలని కోరుతూ శనివారం కాటారం సబ్ డివిజన్ పరిధిలో ధళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశంను నిర్వహించారు. ఈనెల 15న సిఎం రాకను స్వాగతిస్తు సమస్యను కూడ వారికి తెలియజేస్తున్నమన్నారు. పద్దేనిమిది నెలలుగా రాష్ట్ర సచివాలయం ప్రజావాణి, జిల్లా



ప్రజావాణి, మంత్రులకు ఉన్నత అధికారులకు విజ్ఞప్తులు తెలియాజేయడం జరిగిందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి ధళిత బంధు లేదా అంబేద్కర్ అభయా హస్తం ఇవ్వలని, ఫ్రీజింగ్‌లో ఉన్న ధళితబంధు నిధులు విడుధల చేయలని, పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయాలని పలుమార్లు తెలియజేసినా స్పందన లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సంధర్భంగా నైనా శుభవార్త తెలిపి దళిత కుంటుబాలలో వెలుగులు నింపాలని కోరుతుతున్నామన్నారు. లేని పక్షంలో సిఎం రాకను అడ్డుకుంటమాని తెలియాజేస్తున్నవన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్ మహరాజ్, బొట్నిలి వెంకన్న, పులి రామన్న, రాజేందర్, ముత్తన్న, సదువలి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## -ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

*కాటారం, మే 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామంలో గుండం సాగర్‌పై ఆదివత్య కులం చేసిన దాడి అందరికీ తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే..గత వారం రోజుల క్రితం మహా ముత్తారం మండలం బోర్లగూడెం గ్రామం ఎస్టీ నాయక పోడు తెగకు చెందిన గుండం సాగర్‌పై అదే గ్రామం బీసీ గౌడ కులానికి చెందిన మోడెం నరసయ్య, మోడెం గణేష్, మోడెం మహేష్, మోడెం వసంతలు పథకం ప్రకారం పబ్లిక్ మధ్యలో విపరీతంగా కొట్టి అవమానపరచడం జరిగిందని తెలిపారు. తీవ్రమైన గాయాలై రక్తంతో తడిసి సాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కోసమని వెళ్ళగా కనీసం మానవత్వం చూపకుండా వ్యవహరించడం జరిగిందని అన్నారు. సాగర్‌పై జరిగిన దాడిని అవమాన పరుస్తూ కుల ఆధారంగా జరిగిన దాడి నిజమేనని విచారణలో నిర్ధారణ అయినప్పటికీ, ఒక ఆదివత్య కులం ఉద్దేశపూర్వకంగా జరిపిన దాడిగా పరిగణించకుండా సాధారణ కేసుగా రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో తీసుకున్న ఫిర్యాదులో కానీ, వారు రిజిస్టర్ చేసిన ఎఫ్ఐఆర్‌లో గాని పరిశీలిస్తే ఎక్కడ కూడా దాడి చేసిన వారి కులాన్ని నమోదు చేయలేదన్నారు. దీనిని బట్టి రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్ల ఈ కేసుని నీరుగార్చారని విధితమవుతుందన్నారు. ఈ విషయంపై



శనివారం కాటారం డిఎస్పీని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి, దాడి చేసిన నిందితులను ఖచ్చితంగా శిక్ష ఐపాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై డిఎస్పి దాడికి సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకొని సానుకూలంగా స్పందిస్తూ జరిగిన దాడికి అట్రాసిటీ నమోదు చేసే అర్హత ఉంది అంటూ, ఖచ్చితంగా బాధితునికి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. డిఎస్పిని కలిసిన వారిలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు రామినేని సురేందర్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, బాధితులు తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# కుర్నవల్లి బీటెక్ విద్యార్థిని హైద్రాబాద్‌లో ఆత్మహత్య...?

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త:*



హైద్రాబాద్‌లోని ఇబ్రహీం పట్టణంకు సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ విద్యార్థిని అయిలూరి భావన (22) శనివారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన భావన తల్లిదండ్రులు గ్రామంలో ఉన్న ఓ బ్యాంక్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. తండ్రి శేషిరెడ్డికి ఇద్దరు కుమార్తెలు కాగా భావన బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుండగా ఆమె సోదరి జూబ్లీహిల్స్‌లోని బిఎస్సి నర్సింగ్ కళాశాలలో చదువుతోంది. భావన మొదటి నుంచి చదువులో మెరిట్ విద్యార్థిని కాగా, శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ కళాశాల యాజమాన్యం గోల్డ్‌మెడల్ అందజేయనుండటంతో శుక్రవారం కుర్నవల్లి రాకుండా కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఉండి ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు యూనివర్సిటి వార్డెన్ భావన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, పోలీస్‌లకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

### కుర్నవల్లిలో విషాదం...

భావన కళాశాలలో ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలియగానే కుర్నవల్లిలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కళాశా ఆవరణలోగల హాస్టల్లో చేర్పించి పిల్లలను ప్రయోజకులను చేయాలనుకున్న వారి ఆశలు అడియశలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే అన్నెం కోటిరెడ్డి, గంటల వెంకటాచారితో పాటు మరి కొందరు హుటాహుటీన హైద్రాబాద్ తరలివెళ్ళారు.

# మండలలో పర్యటించిన డిడబ్ల్యూఓ లెనినా

## - ఫైర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

*అశ్వారావుపేట రూరల్, మే 10 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఫైర్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం డిడబ్ల్యూఓ లెనినా సందర్శించారు. మండల పర్యటనలో ఉన్న డిడబ్ల్యూఓ ఐసిడిఎస్ కార్యాలయాన్ని ముందుగా సందర్శించి సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఫైర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఇంకుడు గుంతను పరిశీలించారు. అక్కడ నుండి అమ్మసేవా సదనం ఆశ్రమాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ, సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, సౌజన్య, వరలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నయనానందకరంగా నృసింహా స్వామి వారి జయంతోత్సవాలు

**-కాళీయమర్ధన కృష్ణాలంకారం,శ్రీరామ అలంకారాల్లో దర్శనమిచ్చిన స్వామివారు**

**-దర్శించి పరవశించిపోయిన భక్తజనం**

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీనృసింహా జయంతో త్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శ్రీస్వామి వారి కాళీయ మర్ధన కృష్ణాలంకారం, శ్రీరామ అలంకారాల్లో దర్శనమిచ్చి భక్తుల పరవశింజేశారు. మహోత్సవాలలో భాగంగా శనివారం దేవస్థానంలో ఉదయం నిత్య నృసింహా మూలమంత్ర హవనములు, లక్ష్మీ సూక్త, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకాలు, నవకలశ స్నపనం, శ్రీస్వామి వారి, అమ్మవార్లకు లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని కాళీయమర్ధన కృష్ణాలంకార గావించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యాజ్ఞిక బృందం, వేదపండితులు, అర్చకులు, పారాయణీకులు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఆలయ తిరుమాఢ వీధులలో ఊరేగించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి దేవస్థానంలో నిత్య హవనములు, సామూహిక పారాయణం, నృసింహ మూలమంత్ర హవనం వంటి క్రతువులం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని శ్రీరామునిగా అలంకరించి హనుమంత వాహనంపై ఊరేగించారు. ఈ వేడుకలలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మరియు సంచాలకులు ఎస్. వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ. నరసింహమూర్తి, ఉప కార్యనిర్వాహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### -పాత గుట్ట ఆలయంలో

శ్రీపాత లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో సైతం నృసింహా జయంతి మహోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం నిత్య నృసింహా మూలమంత్ర హవనం, లక్షపుష్పార్చన వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంకాలం నృసింహా మూలమంత్ర హవనములు నిత్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపారు. అదేవిధంగా జయంతోత్సవాలను పురస్కరించుకుని పలు కళాకారుల బృందాలు దేవస్థానం ఆవరణంలో నిర్వహించిన ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు ఆకట్టుకున్నాయి.








## ఎస్ ఎల్ ఎస్ కార్మికుల వేతనాలు పెంచాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెంలో ఉన్న ఎస్ఎల్ఎస్ పవర్ ప్రాజెక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కంపెనీ గేటు ముందు శనివారం ధర్నా నిర్వహించారు. జనవరి నెలలోనే వేతన ఒప్పందం జరగాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ, జిల్లా కమిటీ సభ్యులు కొలగాని రమేష్ విమర్శించారు. ఇప్పటికే అనేకసార్లు యాజమాన్యంతో చర్చలు జరిగినప్పటికీ కార్మికులు కోరిన విధంగా న్యాయబద్ధంగా యాజమాన్యం స్పందించడం లేదని అందుకనే ధర్నా చేయవలసి వచ్చిందని పేర్కొన్నారు. 20 శాతానికి తక్కువ కాకుండా వేతనాల పెంపుదల ఉండాలని గతంలో మేనేజ్మెంట్ కి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినప్పటికీ ఏకపక్షంగా 10 శాతం మాత్రమే వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించారని అలాగే కొందరికి ..2,000 ఇన్సెంటు వేసి మరికొందరికి 400 రూపాయలు మాత్రమే ఇన్సెంటి వేశారని పేస్లిపులు కూడా ఇవ్వలేదని, స్కిల్ చేంజ్ చేయాలని మేనేజ్మెంట్ నీ పదే పదే కోరినప్పటికీ అందుకు అంగీకరించలేదని విడతల వారీగా స్కిల్ చేంజ్ చేస్తామని చెప్పిన యాజమాన్యం ఒకరి పేరు మాత్రమే స్కిల్ చేయి ప్రతిపాదించడం కార్మికులను మోసం చేయటమే అవుతుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. యాజమాన్యం వైఖరి మార్చుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు ప్రకాష్ నగేష్, రాంబాబు, సుదీప్ కుమార్, గోపి, చిరంజీవి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బ్రాహ్మణులకి నిత్యావసరాలు పంపిణీ

**-43వ నెల సాగిన బృహత్కర కార్యం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రీ రామాయణ పారాయణ సేవాసమితి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాచలం సంయుక్తంగా నిర్వహిస్తున్న పేద బ్రాహ్మణులకు నిత్యావసర వస్తువులు, నిరంతర వితరణ నెల వారి 43వ నెలకు చేరుకుంది. శనివారం సత్యసాయి సేవా సమితి, భద్రాచలం నందు ఆర్కే రామారావు, తూము చంద్ర శేఖర్, డీవీ. శంకర రావు, కొత్త రామలింగయ్య, గండి వెంకన్న చేతుల మీదుగా వితరణ కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహించడం జరిగింది. ఆహుతులు తమ సంతోషాన్ని, కృతజ్ఞతను తెలియజేసారు. ఇండియా -పాకిస్థాన్ వార్ శాంతి ఒప్పందం పై సమావేశం లో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోవూరు సంతోష్, వెలది శ్రీనివాస రావు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అమరవీరుడు మురళి నాయక్‌కు సీపీఐ ఘన నివాళి

**భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :**



దేశ రక్షణ కోసం కొట్లాడి ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనదేనని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవి కుమార్అన్నారు. శనివారం సిపిఐ భద్రాచలం పట్టణ సమితి ఆధ్వర్యంలో అమర వీరుడు మురళి నాయక్ కు నివాళులర్పించారు. ముందుగా మురళినాయక్ చిత్రపటానికి రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను ఫణంగా పెడుతూ దేశ రక్షనే తమ లక్ష్యంగా పనిచేస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తూ భారతదేశం వైపు గాని భారతీయుల వైపు కానీ ఇంకొక్కసారి చూస్తే పాకిస్తానీ అనేవారు లేకుండా చేస్తామని హెచ్చరించడం మన దేశసైనికులకే సాధ్యమని కొనియాడారు. వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా యుద్ధానికి వెళ్ళి అమరులైన వీరులకు సంతాపాన్ని తెలియజేశారు.

# 20వ తేదీన పిలుపునిచ్చిన సమ్మెను వ్యతిరేకించండి

- జాతీయ కార్మిక సంఘాల ఉనికి కోసం నిర్వహించే సమ్మె... రాజకీయ ప్రేరణతో కూడిన చర్య

- ఇది బాధ్యతారాహిత్యమైన నిర్ణయం... కార్మికులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలి: బీఎంఎస్

కొత్తగూడెం, మే 10 – ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెంలోని బీఎంఎస్ భవనంలో జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ, సీపీఆర్ఎంఎస్ బీవోటీ సభ్యులు) పి.మాధవ్ నాయక్ మాట్లాడుతూ... భారతదేశం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. పాకిస్తాన్ తో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రంగా పోరాడుతోంది. ఇటీవలి కాలంలో మెడికల్, భద్రతా అత్యవసర పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొన్ని కార్మిక సంఘాలు ఈ నెల 20వ తేదీన సమ్మెకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యంగా మరియు శోచనీయంగా ఉంది. రాజకీయాలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు పలుకుతున్న సందర్భంలో, కొన్ని కార్మిక సంఘాలు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ సమ్మెను ప్రేరేపించడం సమంజసం కాదు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశానికి అండగా ఉండేలా, మరింత బాధ్యతతో ప్రవర్తించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సంక్షోభ సమయంలో సమ్మెకు పిలుపు ఇవ్వడం జాతీయ ఐక్యతను దెబ్బతీయగల ప్రమాదాన్ని కలిగించగలదు. ఈ సమ్మెను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకుని కార్మికుల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశంలో టివిస్ పవన్ కుమార్, రామ్‌సింగ్, మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, నాగ ప్రసాద్, యం. శ్రీనివాస్, జి వెంకటరెడ్డి, ఏ వెంకటేశ్వర్లు, రాజేష్, శ్రవణ్ కుమార్, శివకుమార్ తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.



# పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుపై ఉద్యోగులకు శిక్షణ

కొత్తగూడెం, మే 10 – ప్రభాతవార్త:

సింగరేణి డైరెక్టర్ (పా)అండ్ పి పి కే.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జీఎం(హెచ్ఆర్‌డి) జి.రఘుపతి ఆధ్వర్యంలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధికారులకు, సిబ్బందికి శనివారం నాడు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్‌లో హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం పాల్గొని ఒక్క రోజు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులలో శిక్షణ కార్యక్రమంలో సెక్షన్4(1) ప్రకారం మహిళలు తమ పని ప్రదేశాలలో ఎదుర్కొనే లైంగిక వేధింపులు నివారణ, పరిష్కారం మొదలుగు అంశాలపై సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేస్ స్టడీస్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం రీజియన్ లోని అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధికారులు, సిబ్బంధి, హెచ్ఆర్‌డి సీనియర్ అసిస్టెంట్ కే.సందీప్ లు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన డైరెక్టర్(పా)

కొత్తగూడెం, మే 10 – ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్ గా నిలిచిన ఐదుగురు ఎస్ఎస్‌సీ విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ శితి జూ మరియు, సొసైటీ అధ్యక్షులు శ్రీ కే. వెంకటేశ్వర్లు గారు అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి 9 స్కూల్లో ఎస్ఎస్‌సీ చదివిన 500 మంది విద్యార్థులలో 53 మంది విద్యార్థులకి 500 పైగా మార్కులు సాధించారు, అని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్ వివరించారు. అప్మిత ఎస్ఈసీ 2 సింగరేణి పాఠశాలలో అన్ని పాఠశాలల్లో కల్లా అత్యధిక మార్కు సాధించి మొదటి స్థానంలో నిలిచింది అని వివరించడం జరిగింది. కొత్తగూడెం పాఠశాల విద్యార్థులలో ఆలియా తన్వీర్, సనా, విశాల్, యువన్, వర్ధన్ విద్యార్థులను అభినందించారు. వారి ఉన్నత చదువులకు ఆశీర్వదించడం జరిగింది. రాబోయే 2025-2026 ఎకడమిక్ ఇయర్లో సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ ఫలితములు సాధించాలని అందుకు ప్రణాళిక చేయాలని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లోని బోధన సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ విద్య అందించాలని కోరడం జరిగింది. యాజమాన్యం తరుపున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని మన సీఎండీ విద్యకు అత్యుత్తమ ప్రాధాన్యం ఇస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కే సునీల్ కుమార్, ఎస్వోటు డైరెక్టర్ (పా) సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు డి ప్రతాప్ పూల్ సింగ్ పాల్గొన్నారు.



# రెండవ రోజు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్

కొత్తగూడెం, మే 10 – ప్రభాతవార్త:

రెండవ రోజు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) హోరాహోరీగా సాగింది. రెండవ రోజు మొదటి మ్యాచ్ కార్పొరేట్ టీం తో కొత్తగూడెం రీజియన్ టీం తలపడటం జరిగింది. ముందుగా కొత్తగూడెం రీజియన్ టీం బ్యాటింగ్ చేసి 15 ఓవర్లకు 129 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక కార్పొరేట్ టీం 7 వికెట్లు కోల్పోయి 130 పరుగులు సాధించి విజయం సాధించింది. రెండో మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీంతో రామగుండం రీజియన్ టీం తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 7 వికెట్ నష్టపోయి105 పరుగులు చేయగా రామగుండం రీజియన్ టీం మూడు వికెట్ల కోల్పోయి 106 పరుగులు చేసి విజయం సాధించింది. మూడో మ్యాచ్ కార్పొరేట్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడగా మొదటిగా బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి రీజియన్ టీం ఐదు వికెట్ కోల్పోయి 158 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కార్పొరేట్ టీం బ్యాటింగ్ కు రావాల్సి ఉంది.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, మే 10 – ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను స్థానిక జనరల్ అసిస్టెంట్‌లతో భర్తీ చేయాలని సింగరేణి సంస్థ సిఎండితో పాటు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ కు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందించారు. శుక్రవారం సింగరేణి సంస్థలో నూతనంగా విడుదల చేసిన సర్క్యులర్‌ను సర్ఫేస్‌లో ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్టులను ఐదు సంవత్సరాల అండర్ గ్రౌండ్ సర్వీస్ చేసినవారే అర్హులుగా సర్క్యులర్ విడుదల చేయడమైనది, అలాగే సింగరేణి ఏరియాలలో ఏ ఏరియాలో నైనా సర్ఫేస్ లో జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే కచ్చితంగా కంపెనీ మొత్తం జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) వారి సీనియార్టీ ప్రకారంగా చేస్తామని సర్క్యులర్లో పొందుపరిచారన్నారు. అలా కాకుండా స్థానిక ఏరియాలలో(అండర్ గ్రౌండ్) లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లను సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ లుగా భర్తీ చేయాలని కొత్తగూడెం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సింగరేణి సంస్థ సిఎన్ఎండి ఎన్ బలరాం‌ను, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్‌లకు మెమోరాండం ఇవ్వడం జరిగింది,

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



రుద్రంపూర్, మే 10 – ప్రభాతవార్త:

రుద్రంపూర్ నందు. 7ఇంక్లైన్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంతోమంది ధాతలు సహకాస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల సజావుగా జరగడానికి, ముఖ్యంగా ఆలయ కమిటీ సభ్యులు. పీవీకే 5 షాఫ్ట్ మేనేజర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్ లు అత్యంత ప్రమాదకరం

**- మే 20 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం**

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, భూక్యా రమేష్**

కొత్తగూడెం టౌన్, మే 10 – ప్రభాతవార్త:





ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న భూక్యా రమేష్ పిలుపునిచ్చారు.కార్మికుల భవిష్యత్ కి ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఇండస్ట్రీస్,పబ్లిక్ సెక్టార్ లను రక్షణ కోసం జరుగుతున్న మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు. కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశం లో తీవ్ర అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందని అన్నారు.దేశం లో పెరుగుతు న్నఅసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి, బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు. 2020లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు.ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని, మన దేశం లో కూడా విద్యుత్ ప్రవేతికరణ కి వ్యతిరేఖంగా ఉత్తరప్రదేశ్,మహారాష్ట్ర,బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు,ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, నాగకృష్ణ, రామకృష్ణ, రాజేష్ మరియు మున్సిపాలిటీ కార్మికులు, హైర్ బస్సులు, పెట్రోల్ బంకులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో కార్మికులు, షాప్ ఎంప్లాయిస్ కార్మికులు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి

**- కరోనాలో రద్దు చేసిన రైళ్లను నడిపించాలి**

కొత్తగూడెం, మే 10 – ప్రభాతవార్త:





కొత్తగూడెం పర్యటనలో భాగంగా రైల్వే స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి సందర్శించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్లు అన్నింటిని తక్షణం పునరుద్ధరణ చేయాలని కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి , శిరిడీకిప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు.

# దేశ రక్షణ నీదికి జీతం విరాళంగా ప్రకటించిన ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే పాయంకు ప్రత్యేక ధన్యవాదలు**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోడిశాల**

పినపాక ప్రభాతవార్త మే 10:



దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశ సరిహద్దులలో కాపలా కాస్తూ ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు దేశ రక్షణ నిధికి తన నెల జీతాన్ని విరాళంగా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాదం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రతకు స్ఫూర్తిదాయకంగా భారత సాయుధ బలగాలకు సహకారం అందిస్తూ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినందుకు మండల ప్రజల తరుపున,కాంగ్రెస్ కార్యకర్తల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశ రక్షణలో భాగంగా ఉగ్రవాదుల పిడ వదిలించే పవిత్ర లక్ష్యంలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్క భారతీయుడు పాలు పంచుకోవాలని కోరారు.మన సాయుధ దళాలకు అండగా నిలుద్దాం అని అయన పిలుపునిచ్చారు.




# పాల్వంచ తహసీల్దార్‌గా దారా ప్రసాద్



పాల్వంచ టౌన్, మే 10 – ప్రభాతవార్త:

పాల్వంచ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వివేక్ బూర్గంపాడుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పాల్వంచ తహసీల్దార్గఆ దారా పప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ

కొత్తగూడెం, మే 10 – ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని శనివారము ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి విచ్చేసారు. డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పా) పి పి కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్చంతో ఆయనకు స్వాగతం పలికారు.ఈ సంధర్భముగా ఎంపీ రఘురామి రెడ్డి డైరక్టర్(పా)తో నూతన బొగ్గు గనుల ప్రారంభం, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సరిపడా డాక్టర్ల నియామకం, ఉద్యోగులకు కావలసిన ఇతర సౌకర్యాల కల్పనపై , సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా సమీప గ్రామాలలో చేసే రోడ్లు, లైటింగ్ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధముగా యజమాన్యం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి డైరక్టర్(పా) వెంకటేశ్వర్లు ఖమ్మం ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమం ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్‌లు పీతాంబరరావు, ఎండి.రజాక్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





# మధిర సబ్ డివిజన్ ఏర్పాటు పై సందిగ్ధత

## - వ్యూహాత్మకంగా టౌన్ పిఎస్ అప్ గ్రేడ్

**మధిర మే 10 ప్రభాతవార్త :**



మధిర పునర్ వైభవం దిశగా అడుగులు వేసే క్రమంలో మధిర రెవెన్యూ పోలీస్ డివిజన్ ఏర్పాటు ప్రక్రియ పై సందిగ్ధత నెలకొంది. మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ సెగ్మెంట్ గా అభివృద్ధిపరిచేందుకు వ్యూహాత్మక చర్యలు చేపట్టిన డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ కేంద్రంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు భూమి పూజలు శంకుస్థాపనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మధిర గత చరిత్ర వైభవాన్ని ప్రభావాన్ని ప్రతిబింబించే విధంగా విద్య ఉపాధి మోలిక వసతుల కల్పన కు చర్యలు చేపట్టారు. ఆ దిశలో మధిరను రెవిన్యూ పోలీస్ సబ్ డివిజన్ గా మార్పు చేయడం ద్వారా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాల కల్పనలకు మార్గం సుగమం చేసే విధంగా ప్రతిపాదనలు చేయడం, రాష్టంలో ఇతర నియోజకవర్గాల్లో కొత్త డివిజన్లో ఏర్పాటుపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించిన నివేదికలో మధిరకు స్థానం ఉండడం తెలిసిందే. అయితే గడిచిన కొన్ని నెలల క్రితమే ఈ ప్రక్రియకు బీజం పడినప్పటికీ ఆర్థిక పరిపాలన అంశాల తో ఈ అంశం ముడిపడి ఉండడంతో ఈ ప్రక్రియ అమలు పై సందిగ్ధత నెలకొంది. అలాగే రాష్టంలో రాష్ట విభజన చట్టం మేరకు నియోజకవర్గాల పెంపు ప్రక్రియ అంశం తో పాటు దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశం ప్రక్రియను చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో సబ్ డివిజన్ ప్రక్రియపై పరోక్షంగా ప్రభావం పడిందన్న అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు రెవిన్యూ డివిజన్లో ఏర్పాటు చేస్తున్న క్రమంలో నిర్దేశిత ప్రమాణాలను పాటించలేదన్న ఆక్షేపణలు ఉండడం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పాలన సౌలభ్యం దిశగా నియోజకవర్గాల పరిధిలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేపట్టాలన్న ప్రతిపాదన అంశాల మేరకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

### మధిర టౌన్ పిఎస్ అప్గ్రేడ్:

ప్రస్తుతం సబ్ డివిజన్ ఏర్పాటు ప్రక్రియ ఆలస్యం కానున్న నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ పోలీస్ స్టేషన్ ను సీఐ ఎస్హెచ్ఓ అప్ గ్రేడ్ చేయడం కొద్ది కాలం క్రితమే జరగగా, మధిర టౌన్ పిఎస్ ను కూడా రెండు రోజుల క్రితం సీఐ స్థాయి అధికారి ఎస్హెచ్ఓ గా అప్ గ్రేట్ చేస్తూ దోమల రమేష్ ను ఎస్ హెచ్ ఓ గా నియమించడం జరిగింది. వాస్తవానికి మధిర సబ్ డివిజన్ ఏర్పాటు ద్వారా మధిర టౌన్ రూరల్ బోనకల్ ముదిగొండ పోలీస్ స్టేషన్లను సిఐ స్థాయి కి అప్గ్రేడ్ చేస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేయడం ఆమోదం పొందడం తెలిసిందే. సబ్ డివిజన్ ప్రక్రియ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ముఖ్యమైన స్టేషనులకు సీఐలను నియమించడం ద్వారా అంచలంచలుగా ఆలోచనలనకు కార్యరూపం కల్పిస్తున్నట్లు చెప్పవచ్చు.




# నేడు రాయన్నపేటలో సుశీలమ్మ సంస్మరణ సభ

## - సభకు రానున్న పువ్వాడ. కోనమనేని యంగల

**బోనకల్, ప్రభాతవార్త:**



పీడిత ప్రజల ఆశాజ్యోతి, అమరజీవి తూము ప్రకాశరావు సతీమణి, రాయన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సంస్మరణ సభను నేడు రాయన్నపేట లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. తూము ప్రకాశరావు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ... ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఆత్మీయ అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, విశిష్ట అతిథులుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంఎల్సీ, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్రావు, టిడిపి జిల్లా పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథంలు పాల్గొని ప్రసంగించనున్నారని, వీరితో ప్రజాసంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యకర్తలు, నాయకులు, సానుభూతి పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

## - తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబులు

## - భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

**బోనకల్, ప్రభాతవార్త :**






మండల పరిధిలోని చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిరునోముల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 85, మోటమర్రి గ్రామ రెవెన్యూ సదస్సులో 160 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ప్రచారం

**దమ్మపేట, మే 10 ప్రభాతవార్త:**



ఈనెల 20వ తేదీన సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని శనివారం హమాలీలు అడ్డా, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, ఆటో అడ్డాలలో విస్తృత కరపత్ర ప్రచారం సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఇప్పుడున్న కార్మిక చట్టాలు కార్మికులకు అనుకూలంగా పూర్తిగా లేవని అదే సందర్భంలో పరిశ్రమ అధిపతులకు పెట్టుబడు దార్లకు వ్యతిరేకంగా అసలు లేవని అన్నారు. కార్మిక చట్టాలలోని ఉన్న కొద్దిపాటి సదుపాయాలను కూడా ఉపయోగ పెట్టుకొనివ్వకుండా పరిశ్రమ అదిపతులకు కార్మికులను బలి పశువులను చేయడానికి లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, పింఛను రూ.9వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొప్పుల శ్రీను, సూరి, పోలారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి

## - నూతన కమిటీల ఏర్పాటు వేగవంతం

## - తెదేపా రాష్ట్ర బాధ్యులు డా. వాసిరెడ్డి రామనాథం

**మధిర మే 10 ప్రభాతవార్త :**



ఉమ్మడి జిల్లాలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా టిడిపి నాయకత్వం పనిచేస్తున్నదని ఆ పార్టీ రాష్ట బాధ్యులు డా.వాసిరెడ్డి రామనాథం అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో సభ్యత్వ నమోదు తో పాటు గ్రామాలలో వార్డుల స్థాయిలో కమిటీల ఏర్పాటు ప్రక్రియపై నియోజకవర్గ కేంద్రం లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ఆత్మ అభిమానాన్ని నిలబెట్టిన పార్టీగా తెలంగాణ ప్రాంత ప్రజల్లో టిడిపి పై ఆదరణ ఉన్నదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్తు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అంతర్లీనంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉత్తేజం చేస్తూ నూతన కమిటీల నిర్వహణ ఏర్పాటును చేపట్టినట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రానున్న కాలంలో తెలంగాణలో తిరిగి పార్టీ పునర్ వైభవం తీసుకువచ్చే దిశగా ఈనెల 28న కడపలో జరగనున్న పార్టీ మహానాడులో ప్రణాళిక యుతమైన కార్యచరణలను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు తో పాటు కొత్తగా కమిటీలకు ఎన్నికైన బాధ్యులు మహానాడు కు పెద్ద ఎత్తున హాజరయ్యేందుకు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, మధిర మండల బాధ్యులు మార్నీడు పుల్లారావు సమక్షంలో వార్డు కమిటీలు గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు చేకూరి శేఖర్ బాబు, ఐ టీడీపీ బాధ్యులు వేమూరు సునీల్, చెరుకూరి కృష్ణారావు, వంగాల రామకోటి, గడ్డం రమేష్, చావాశివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరావు, మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, అంగడాల పార్వతి, స్వాతి పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానం నందు భారత్‌లో శాంతి స్థాపన కొరకు ప్రత్యేకపూజలు

## -నయనానందకరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భారత్ - పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణం దృష్ట్యా టెర్రరిస్టులకు వ్యతిరేకంగా భారత్‌లో శాంతి స్థాపన కొరకు త్రివిధ దళాలు చేస్తున్న కృషి విజయవంతం కావాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థానం ఆవరణంలోని గోశాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా సుదర్శన హోమం, శ్రీస్వామి వారికి ప్రత్యేక అర్చక, ఆంజనేయస్వామి వారి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా బేడా మండపంలో శ్రీస్వామి వారి నిత్యకళ్యాణంలో పాల్గొన్న భక్తులచే భారత్ విజయం కొరకు శ్రీరామ పారా యణం చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జీ.స్వప్న పాల్గొన్నారు.



### -నయనానందకరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి



ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కోటి రామన్వరావ్ ఆచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరి పారదర్శకంగా జరగాలి

## -మానే రామకృష్ణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో అధికారులు పారదర్శకత పాటించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ శనివారం ఒక ప్రకటన తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు నియోజకవర్గంలో అన్ని మండలాలలో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం లిస్టు తయారుచేసి ఆ లిస్టులే అధికారులు ఆమోదించాలని అధికారులపై ఒత్తిడి తీసికొంస్తూ అధికారులని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. ఎల్1, ఎల్2, ఎల్3 అనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పర్యవేక్షిస్తామని ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డా ఎంతటి వారినైనా ఉపేక్షించే పనిలేదని అధికారులు ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని లేనియెడల ఎస్సీ, ఎస్టీ కమిషన్ మరియు న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని, మరల రీయంక్వైరీ చేయిస్తామని అట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించబోమని హెచ్చరించారు.మొన్న జరిగిన గృహ నిర్మాణ శాఖామంత్రి భద్రాచల నియోజకవర్గ పర్యటనలు ప్రతి మండలంలో ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవ్వడమే లబ్ధిదారుల ఎంపిక లిస్టులో ఎంత అవినీతి జరిగిందో దీనికి నిదర్శనం అని ఆరోపించారు. అట్టి విషయంలో మరలా సర్వే చేసి నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా శ్రీలక్ష్మి భూలక్ష్మి సమేతం శ్రీనాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన

## -ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలో శ్రీలక్ష్మి భూలక్ష్మి సమేతం శ్రీనాభిశిల (బొడ్రాయి) దుర్గాదేవి అమ్మవారు, శ్రీ ముత్యాలమ్మ తల్లి సమేతం శ్రీ పోతురాజు స్వామి అమ్మవార్ల స్థిర యంత్రం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం గ్రామస్తులకు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. స్వామి వార్లకు ప్రజలంతా సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు.అనంతరం ఆలయ కమిటీ, గ్రామస్తులుఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల నాయకు లు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు తదిత రులు పాల్గొన్నారు.



# మాతృదినోత్సవంకు బహుమతులు కాదు .. తల్లికి సరికొత్త కానుక ఇవ్వండి

## -జిల్లా గైనకాలజీ సొసైటీ ప్రెసిడెంట్ డా.జయభారతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం మే నెలలో వచ్చే రెండవ ఆదివారాన్ని ప్రపంచ వ్యాప్తంగా మాతృదినోత్సవం జరుపుకుంటామని, 1914 నుంచి జన్మనిచ్చిన తల్లిని గౌరవిస్తూ, అభిమానిస్తూ ఆమెకు ఈ మదర్స్ డేకు పువ్వులకు బదులుగా హెచ్‌పీవీ డీఎన్ఏ పరీక్ష చేయించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి కాపాడుకోవాలని జిల్లా గైనకాలజీ సొసైటీ ప్రెసిడెంట్ డా.జయభారతి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 35 సంవత్సరాలు పైబడ్డ స్త్రీలందరూ తప్పనిసరిగా ఈ హెచ్‌పీవీ డీఎన్ఏ పరీక్ష చేయించుకోవాల్సిందిగా డబ్ల్యూహెచ్‌వో



నిర్ధారణ చేసిందని, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ మన భారతదేశంలో చాలా ఎక్కువగా ఉందని, ఇది హెచ్‌పీవీ, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వల్ల వస్తుందని, అలాగే ఈ హెచ్‌పీవీ వైరస్‌ను నివారించడానికి 9 మంది 14 సంవత్సరాల అమ్మాయిలు, అబ్బాయిలందరికి రెండు డోసులు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వాల్సిందిగా డబ్ల్యూహెచ్‌వో సూచన చేసిందన్నారు.

అఖిల భారత గైనకాలజిస్టుల ఫెడరేషన్ ఎఫ్‌వోజీఎస్ఐ (ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీకల్ సొసైటీక్స్ ఆఫ్ ఇండియా), దో టీకే జిందగీ కే లియే అనే పిలుపునిచ్చిందని తెలియజేశారు. రెండు హెచ్‌పీవీ టీకాలతో సర్వైకల్ క్యాన్సర్ నుంచి ప్రాణాలు కాపాడుకొమ్మని దాని అర్ధమని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా గైనకాలజీ సొసైటీ సెక్రటరి డా.పద్మావతి ఉన్నారు.

# నూతన తాసిల్దార్ గా వివేక్

బూర్గంపహాడ్ మే 11 ప్రభాతవార్త :

నూతన తాసిల్దార్ గా వివేక్ శనివారం బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ తాసిల్దారుగా విధులు నిర్వహించిన తాసిల్దార్ ముజాహిద్ బదిలీపై పాల్వంచ కలెక్టరేట్లోని ప్రోటోకాల్ కి బదిలీ అయ్యారు.



# ప్రాంగణ నియామకాల్లో 16 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం మే10, ప్రభాతవార్త:**

ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెన్టీ ల్యాబ్స్ స్మార్ట్ బ్రెన్స్ కు తమ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను శనివారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు.అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ ల్యాబ్స్ లో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం మరియు హెచ్. సి. ఎల్., కోఫోర్జ్ వంటి క్లైంట్స్ కలిగిన స్మార్ట్ బ్రెన్స్ లో ఉద్యోగాలు సాధించడం తమకు గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్, డిసి ఆపరేషన్స్ మరియు సర్వీస్ డెస్క్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ ల్యాబ్సు గాను 4గురు, స్మార్ట్ బ్రెన్స్ కు 12 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 22 నుండి 3.6 లక్షలు వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. క్వాల్కామ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లైంట్గా ఉన్న జెన్గా ల్యాబ్స్ కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ల్యాబ్స్ హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం కార్పొరేషన్ మే 10 ప్రభాతవార్త :**





మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేవదుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెవల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు మార్కెట్ మాజీ చైర్మన్ మానుకోన్డ రాధా కిషోర్ మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగస్వర్వం కవితా సంపుటి ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్ మే 10 ప్రభాతవార్త:**



నాగజాతి అనబడే దళిత మూలాలను ప్రస్తావిస్తూ కోయికోటేశ్వరరావు రాసిన ఖినాగస్వరంఖి కవితాసంపుటి ఆవిష్కరించారు జాషువ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పగిడిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కవివిమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య నూ ఇరా విద్యాసంస్థల అధినేత ఐ.విరమణారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.కవిగా కోయికోటేశ్వరరావు ఈవిలాసంవై టిలో దళిత బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్య పరిచేదే కవిత్వమని అన కవిత్వంద్వారా దళిత జాతనాన్ని సమాజానికి ఎరుకపంచిన కోటేశ్వర్రావును అభినందించారు ప్రస్తుత సమాజానికి ఇటువంటి కవిత్వమే కావాలని వక్తలు ఈ సందర్భంగా ప్రస్తావించారు!ఈ కార్యక్రమంలో నాంపాషా, కిన్నెర వెంకటేశ్వర్లు, కాకి భాస్కర్. కొపినెట్టిసురేష్, కళాకారులు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి నిరసిస్తూ మేయర్ కార్పొరేటర్లు ఉద్యోగులు ర్యాలీ

**ఖమ్మం కార్పొరేషన్ మే 10 ప్రభాతవార్త:**

ఉగ్రదాడిని నిరసిస్తూ ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మేయర్ పునుకొల్లు నీరజ ,ఉప మేయర్ ఫాతిమా జోహార, కార్పొరేటర్లు ఉద్యోగులు శనివారం ర్యాలీ నిర్వహించారు. భారత్‌పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో భారత సైన్యం చేపట్టిన ఖిఆపరేషన్ సింధూర్‌ఖికు మద్దతుగా నగరపాలకసంస్థ కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీస్ బైపాస్ రోడ్డు వరకు జాతీయజెండాలతో జైభారత్, జైజవాన్ అంటూ నినా దాలు చేస్తూ సైనికులకు సంఘీభావం తెలిపారు. పాల్గొన్నారు. సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారత సైన్యానికి మద్దతుగా ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఇండియా యుద్ధంలో సరిహద్దుల్లో వీర మరణం పొందిన మురళి నాయక్ ఆర్మీ జవాన్కు ఘన నివాళి అర్పిస్తూ శాంతియుత ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. మేయర్, ఉపమేయర్, కార్పొరేటర్లు, ఒక నెల వేతనాన్ని భారత సైన్యం నిధికి విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




# హనుమంతరావు తండ్రి దశదినకర్మకు పలువురు హాజరు

**రఘునాథపాలెం మే 10 ప్రభాతవార్త:**



ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు తండ్రి పిచ్చయ్య దశదినకర్మకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు ఆయనతోపాటు కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు ఆయన చిన్ననాటి స్నేహితులు సైతం రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు హాజరైన వారిలో పలువురు ప్రముఖులు ఉన్నారు

# ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బదిలీ

**క్రైమ్ ఖమ్మం మే 10 ప్రభాతవార్త :**



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ దోమల రమేష్ ఆకస్మికంగా బదిలీ జరిగింది, ఈనెల 5వ తేదీన తెలంగాణ మల్టీ జోన్ వన్ ఐజిపి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి రమేష్ ను ఖమ్మం త్రీ టౌన్ నుండి టాస్క్ ఫోర్స్ కు బదిలీ చేశారు, కేవలం రోజుల వ్యవధిలోనే టాస్క్ ఫోర్స్ నుండి మరల బదిలీ చేశారు తాజాగా మధిర టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఒ)గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి, ఈ మేరకు రమేష్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు

# సీఎంఆర్ ధాన్యం కట్టింగ్‌లో

**మిల్లర్లపై విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఆరా**

**రాష్ట్రంలోనే ములుగు జిల్లా**

**మిల్లర్లపై ప్రత్యేక దృష్టి**

**పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి,**

**మిల్లర్ల అలాట్మెంట్ పై వివరాల సేకరణ**



*ములుగు, మే 10, ప్రభాతవార్త :*

సీఎంఆర్ ధాన్యం కటింగ్ విషయంలో ములుగు జిల్లా మిల్లర్లపై ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లాలో కొంతమంది మిల్లర్లు సీఎంఆర్ ధాన్యం దించుకోవడంలో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని, కావాలని ధాన్యం కటింగ్ కు పాల్పడుతున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీఎంఆర్ వరి ధాన్యం విషయం లో సన్నధాన్యానికి బోనస్ ఇవ్వడం, రేషన్ కార్డు హోల్డర్లకు సన్న బియ్యం అందజేయడం ముడిపడి ఉన్నది. జిల్లాలో మిల్లర్లు రబీ సీజన్ లో వచ్చే సన్నధాన్యం కారణంగా తాము నష్టపోతామని రబీ ధాన్యం తీసుకోవడానికి నిరాకరించారు. ఆ తర్వాత జిల్లాలోని మిల్లర్లు తాము ధాన్యం తీసుకుంటామని ముందుకు వచ్చారు. రబీ సీజన్ ప్రారంభంలో ములుగు జిల్లాలో సీఎంఆర్ ధాన్యం తీసుకోవడంలో మిల్లర్లు నిరాకరించడంతో మంత్రి సీతక్కతో పాటు జిల్లా అధికార యంత్రాంగం ఇబ్బంది పడ్డారు. రైతుల ఇబ్బందిని అనుగమించేందుకుగాను పక్కనే ఉన్న అనుమకొండ జిల్లాకు ధాన్యం కేటాయించారు. ఈ విషయం రాష్ట్ర రాజధాని వరకు పాకడంతో కొంత మేరకు ప్రభుత్వం నుండి ములుగు జిల్లాకు రిమార్క్ ఏర్పడింది. దీనిని అధిగమించేందుకుగాను, రైతుల ధాన్యం కొనుగోళ్ల సమస్య పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ములుగు జిల్లా రైతుల సమస్య పరిష్కారానికి తీవ్రంగా కృషి చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కొంతమంది మిల్లర్లు సీఎంఆర్ ధాన్యం దించుకోవడానికి ముందుకు వచ్చారు. అయితే మిల్లర్లు ధాన్యం ఆయా కొనుగోలు కేంద్రాల నుంచి వస్తుండడంతో రైతుల ధాన్యము లో కొంతమంది మిల్లర్లు కటింగ్ లకు పాల్పడుతున్నారు. కొన్ని రైస్ మిల్లుల్లో కిలో నుండి 5 కిలోల వరకు ధాన్యం కటింగ్ చేస్తుండడంతో రైతులు ఏమి చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ విషయంపై అధికార యంత్రాంగం రైతుల ధాన్యాన్ని మిల్లర్లు ఒక్క కిలో కూడా కట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మిల్లర్లు ధాన్యం కటింగ్ చేపట్టడం జరుగుతుంది. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్న సీఎంఆర్ ధాన్యం కటింగ్ లపై నిఘవర్గాలు దృష్టి సారించాయి. ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అధికారులు కటింగ్ చేసే మిల్లర్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులు రైతులతో విశ్వసనీయంగా మాట్లాడుతూ వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అలాగే ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ఎంత ధాన్యం మిల్లర్లకు కేటాయించబడింది ? రోజుకు ఎంత చేరుకుంటుంది ? ఎంత కటింగ్ అవుతుంది ? అనే వివరాలను వారు, అధికారుల నుండి తీసుకుంటున్నట్లు సమాచారం.




## జాతీయరక్షణ నిధికి ఎమ్మెల్యే పాయం విరాళం

మణుగూరు, ప్రభాతవార్త, మే 10 :



జాతీయ సైనిక సహాయనిధికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఒకనెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్‌కు తన సంపూర్ణ మద్దతును తెలిపారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశసరిహద్దులను కాపాడుతూ ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారతసాయుధ దళాలకు మద్దతునిస్తూ భారత సాయుధ బలగాలకు సహకారంగా ఒకనెల వేతనాన్ని జాతీయరక్షణ నిధికి విరాళంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కనీసవేతన చట్టం అమలు చేయాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 10 :



ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతన చట్టం అమలుచేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక బీటీపీఎస్, 14, 16టైర్స్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్, హోండా, హీరో షోరూమ్‌లు, జీవీమాల్, పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ఈ నెల 20న కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హేమంతరావు, రవి, భిక్షపతి, శ్రీను, రమేష్, సాంబయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బరిగలాని పల్లిలో ఉచిత కంటి శిబిరం

*ములుగు, మే 10, ప్రభాతవార్త :*



బి ఆర్ ఎస్ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో డా. పి.ప్రశాంత్ నేతృత్వంలో డాక్టర్ల బృందం డా. తిరుపతి రావు అప్టికల్ ఆఫీసర్, నవీన్ ఫార్మసిస్ట్, మోనిక ఏ ఎన్ ఎమ్ చే ములుగు మండలం బరిగలాని పల్లి లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది. అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్నకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోభూక్య జంపన్నతో పాటు మేపా ములుగు జిల్లా అధ్యక్షులు విరబోయిన రాజేందర్,విక్రమ్ యాదవ్,మట్టేవాడ రాజు,దాంగి సురేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోపి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన సాని కొమ్ము రమేష్

**రెడ్డిరూ. 5 వేలు ఆర్థిక సాయం**

*ములుగు, మే 10, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక గోపి నాయక్ అనారోగ్య కారణంతో ఇటీవలే చనిపోవడం జరిగింది. ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి చనిపోయిన పోరిక గోపి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

*గోవిందరావు పేట ప్రభాతవార్త*



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన సునిల్ అను వ్యక్తి బైక్ మీద 6 నెలల కిందట రంగాపూర్ నుండి పసరకు వెళ్తున్న క్రమంలో గోవిందరావు పేట సమీపంలో సెల్ ఫోన్ దారి జారిపోయింది. వెంటనే పసర పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పి ఈ ఐ ఆర్ యాప్ ను ఉపయోగించి, సెల్ ఫోన్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సెల్ ఫోను ఎస్ఐ ఆంజనేయులు శనివారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ఎవరిదైనా సెల్ ఫోన్ పోయిన, పోలీస్ స్టేషన్ ను సంప్రదించి పోయిన ఫోన్ ను సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చునని ఎస్ ఐ తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది రతన్ పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



ఓ పాడిగేదె ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఉడుత రవి అనే రైతుకు చెందిన పాడిగేదె శనివారం మేతకు వెళ్లి వస్తున్న క్రమంలో గ్రామంలోని విద్యుత్ స్థంబానికి ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో సుమారు 50 వేలు ఆస్తినష్టం జరిగిందని బాధిత రైతు తెలిపారు. నిరుపేద కుటుంబానికి తనను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బోరున విలపించాడు.

## రక్షణనిధికి విరాళం హర్షణీయం

**- మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరాకి నవీన్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 10 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఒకనెల వేతనాన్ని దేశ రక్షణనిధికి విరాళంగా ప్రకటించడం హర్షణీయమని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరాకి నవీన్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. దేశసరిహద్దులను కాపాడుతూ ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు సహకారంగా ఒకనెల వేతనాన్ని జాతీయ రక్షణనిధికి విరాళంగా అందజేసినందుకు మండల కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎమ్మెల్యే పాయంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రగతి చక్రం అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులు



నర్సంపేట, మే 10, (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ మేనేజర్ విజయభాను ఆధ్వర్యంలో నాల్గవ త్రైమాసిక ప్రగతి చక్రమం అవార్డుల కార్యక్రమం తొర్రూరు డిపోలో నిర్వహించారు. నర్సంపేట డిపోకి చెందిన ఉద్యోగులు హరిసింగ్, ఎస్ఎస్‌రావ్, ఎస్ఎస్‌పాణి,పివి రావ్, మహేష్‌లు ఇందన పొదుపు, ఎక్కువ ఆదాయం తీసుకువచ్చి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు ఆర్ఎం మెమొంటో, క్యాష్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి మట్లాడుతూ అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి మిగతా ఉద్యోగులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ ఆర్ఎం(ఓఅండ్ఎం) భానుకిరణ్, మహేష్‌కుమార్, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఎంఎఫ్ ప్రభాకర్, స్లేఫ్టీ వార్డెన్ బాలు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేట ఏసీపీగా రవీందర్‌రెడ్డి

నర్సంపేట, మే 10, (ప్రభాతవార్త)
నర్సంపేట ఏసిపిగా పున్నం రవీందర్‌రెడ్డి శనివారం విధుల్లో చేరారు ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఏసిపి కిరణ్‌కుమార్ బదిలీకాగా ఆయన స్థానంలో హైదరాబాద్ నుంచి రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజల సహకారం అవసరం ఉంటుందని నిత్యం ప్రజల కోసం పనిచేసే పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా బాధితులు నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు.

## బాదితునికి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పరామర్శ

దుగ్గొండి, మే 10, (ప్రభాతవార్త)



మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రామ్‌రాజ్ విద్యుద్ఘాతంలో గాయాపాలైన హన్మకొండ అజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పరామర్శించారు. ఎలా జరిగింది. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామ్‌రాజ్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తాను అండగా నలబడుతానన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హన్మకొండ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు బస్స మల్లేషం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, తుమ్మలపల్లి మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్పస్వామి వేడుకలు

-బీరప్పస్వామి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, మే 10, (ప్రభాతవార్త)



మండలంలోని గిర్నిబావిలో బీరప్పస్వామి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం పాటుపడు తామన్నారు. నర్సంపేట కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చుక్క రమేష్, దంజ్యానాయక్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మట్ట రాజు, అన్న లింగన్న, ద్యాగం శివాజీ, భరత్‌రెడ్డి, అమ్మకుమారస్వామి, రాజ్‌కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి



దుగ్గొండి, మే 10, (ప్రభాతవార్త)
గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించాలని ఎంసిపిఐయు పార్టీ డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో శనివారం ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడుతూరన్నారు. నైజాం నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. మే 12న మచ్చాపూర్ ఓంకార్ స్మారక స్థూపం వద్ద శతజయంతి వార్షికోత్సవ ప్రారంభసభ జరుగుతుందన్నారు. గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గటిక కోటేశ్వర్, సిరిబొమ్మల భాస్కర్, పేరబోయిన ఐలోని, కొమురయ్య, మొగిలి, లాల్ మహ్మద్, చందర్‌రావు, అక్బర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల విద్యా స్థాయిని పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 10 (ప్రభాతవార్త :



బలహీనవర్గాల విద్యా స్థాయిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి ఒక నివేదికను అందజేశామని బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ తండు నాగయ్య తెలియజేసినారు. హైదరాబాద్ ఎడ్యుకేషన్ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఎడ్యుకేషనల్ స్టేటస్ ఆఫ్ బీసీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పాల్గొన్న డాక్టర్ శేషు డాక్టర్ నాగయ్య తెలంగాణ రాష్ట్రంలో బీసీల విద్యాస్థాయి, విద్యా విషయాలలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యాస్థాయిని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య, ప్రొఫెషనల్, సాంకేతిక విద్యలలో బీసీల విద్యా స్థాయిని పెంచడానికి చెప్పటాల్సిన చర్యలపై కమిషన్‌కి నివేదిక అందజేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాన్ని ఆంక్షలు లేకుండా అమలు చేయాలని పూలే విదేశీ విద్యా జ్యోతి లాంటి పథకం ద్వారా లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రాథమిక విద్యలో డ్రాప్ ఔట్ ని తగ్గించాలని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను క్రోడీకరించి బలహీన వర్గాల విద్యా స్థాయిని పెంచటానికి కమిషన్ పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుందని తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

రుద్రంపూర్, మే 10 - (ప్రభాతవార్త):
రుద్రంపూర్ నందు. 7ఇంక్లైన్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామీవారి కళ్యాణం సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంతోమంది ధాతలు సహకాస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల సజావుగా జరగడానికి, ముఖ్యంగా ఆలయ కమిటీ సభ్యులు. పీవీకే 5 షాఫ్ట్ మేనేజర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మ్యాన్ పవర్ పెంచాలని ఏఐటీయూసీ వినతి..

ఇల్లందు అర్బన్, మే 10, (ప్రభాతవార్త):



ఇల్లందు ఏరియా సింగరేణి సి హెచ్ పి లో మ్యాన్ పవర్ పెంచాలని ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం సిహెచ్పి ఇన్చార్జి డివైజిఎం కృష్టాఫర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ బ్రాంచ్ కార్యదర్శి ఎండి. నజీర్ మాట్లాడుతూ సి హెచ్ పి లో జనరల్ అసిస్టెంట్లు, క్లర్క్ స్టాఫ్ కొరత ఉందన్నారు. ప్రతిరోజు రెండు రేకుల బొగ్గు రవాణా జరుగుతున్నది అన్నారు. జనరల్ అసిస్టెంట్లు కొరత వల్ల రాక్ చెకింగ్, డంపింగ్ లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నదన్నారు. క్లర్కుల కొరత వల్ల జనరల్ అసిస్టెంట్లను పెట్టి విధులు నిర్వహిస్తున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి. యాకూబ్, అప్పిరెడ్డి, సంతోష్, రాజలింగం, కుమారి, పద్మ తదితరులు ఉన్నారు.

## సింగరేణి ఆసుపత్రిని సందర్శించిన సియంఓ..



ఇల్లందుటౌన్, మే 10, (ప్రభాతవార్త):
ఇల్లందు ఏరియా సింగరేణి వైద్యశాలను శనివారం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్ సందర్శించారు. ఆసుపత్రిలో రోజువారీ ఓపి వివరాలు, వార్డ్ రూమ్, అత్యవసర విభాగం, ఇన్ పేషంట్, రిఫరీ కేసులు, ముందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ నందు నిల్వ ఉన్న స్టాక్ వివరాలు, ఆక్సిజన్ మిషన్ ల పనితీరు, రోజు వారి రక్త, మూత్ర పరీక్షలు ఎక్స్ రే గది రికార్డులను తనిఖీ చేశారు. హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారికి అందించే వైద్య సేవలలో ఏలాంటి అంతరాయం ఏర్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం వార్డులో అడ్మిట్ అయిన వారికి స్వయంగా వైద్యం అందించారు. అనంతరం జియం వీసం. కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. జియం కార్యాలయంలో అధికారులు శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. నరసింహారావు, యస్ఓటూ జియం రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, ఏజీఎం ఐఈడి గిరిధర్ రావు, డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, ఇతర అధికారులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొరెడ్డి సాంబశివ**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



ఈనెల 20 న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాల సవరణ చేస్తూ 12 గంటల పని దినాన్ని తీసుకురావడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. రైతు చట్టాల రద్దు చేశామని చెప్పి దొడ్డి దారిన మరోసారి రైతులపై భారం మోపడం కోసం కుట్ర చేస్తుందని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని కార్మికులకు కనీస భద్రత లేదని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని ధరలు పెరిగి ప్రజలు నిత్యవసర సరుకులు కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 20న దేశవ్యాప్తంగా అన్ని ఐక్య సంఘాల ఆధ్వర్యంలో హర్తాల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు .అందుకోసం సిపిఎం ప్రజాసంఘాలు కార్మిక సంఘాలు 20న పనులు బంద్ పాటించి నిరసన తెలిపాలని సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పొదిళ్ల చిట్టి బాబు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, కడారి నాగరాజు , గోపిశెట్టి ఐలయ్య, వంక నాగేష్, కన్నోజు సదానందం, మడకం రాజు, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం లక్ష్మణ్ బాబు

*మంగపేట మే10, ప్రభాత వార్త.*



బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని కాకుల మర్రి ప్రదీప్ రావు అన్నారు. మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామంలో దశదినకర్మలు హాజరై 20వేల రూపాయిల ఆర్థిక సహ యాన్ని అందించారు.బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పంపించిన 20వేల రూపాయిలు మృతుని కుటుంబానికి అందజేశారు. మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు,బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు మాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చి 20వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీ నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు తాటి కృష్ణ,తుమ్మ మల్లారెడ్డి,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, ములుగు జిల్లా నాయకులు అధ్యక్షులు ఎస్ కె కుర్బన్ ఆలీ, మేడారం మాజీ డైరెక్టర్, చిలకమర్రి రాజేందర్, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యర్గడి అర్జున్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, మండల నాయకులు పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్, అల్లే జనార్దన్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్, నర్సింహసాగర్ గ్రామ యూత్ అధ్యక్షులు, పానుగంటి లవణ్ కుమార్ ,నర్సింహసాగర్ గ్రామ నాయకులు, పోగు ఆదినారాయణ,అంతటి వెంకటేష్, జీగాట శ్రీనివాస్, నైనారాపు కేశవులు, కంద్ర వెంకటేశ్వర్లు, రేసు కుమార్,ఎంబటి సతీష్,

## వైభవంగా మల్లూరు బ్రహ్మోత్సవాలు

**శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం**

*మంగపేట మే10, ప్రభాత వార్త.*



మంగపేట మండలంలోని మల్లూరులో శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో గత 2రోజులుగా బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. స్వామి వారి



బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం.ఉదయం. 9గంట లకు అగ్ని ప్రతిష్ఠాపన. ధ్వజా రోహణం. సుదర్శనహోమం, గరుడ ప్రసాద వినియోగం చేసిన అర్చకులు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం మూరళీ కృష్ణమా చార్యుల బృందం మరియు ఈరోజు సాయంత్రం 6.గం..లకు దేవతాహ్వానం .బేరిపూజ. బలిహారణ. నివేదన. తీర్థప్రసాద వినియోగం . సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి. సత్య నారాయణగారు ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ గారు.మరియు దేవస్థానం అర్చకులు.సిబ్బంది పాల్గొన్నారు.

# కనీసవేతన చట్టం అమలుచేయాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 10 :*



ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతన చట్టం అమలుచేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక బీటీపీఎస్, 14, 16టైర్స్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్, హోండా, హీరో షోరూమ్‌లు, జీవీమాల్, పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. ఈ నెల 20న కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. హేమంతరావు, రవి, భిక్షపతి, శ్రీను, రమేష్, సాంబయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## ఉప ముఖ్యమంత్రికి సిపిఎం నాయకుల వినతి



**అశ్వారావుపేట అర్బన్, మే 10 ప్రభాతవార్త:**

మండల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్కను కలుసుకున్న సిపిఎం నాయకులు పలు ప్రజా, భూ సమస్యలపై శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మండలంలోని మారుమూల ప్రాంతాలైన ఉరవలబండ, పెద్దమిద్దె, రేగళ్ళ, జిల్లేడిపాక, రమణక్కపేట కాలనీ, కొత్త కావిడగుండ్ల కాలనీలో నివశిస్తున్న వారికి వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. భూ సమస్యల విషయంలో కన్నాయిగూడెం రెవెన్యూ పరిధిలోని సుమారు 6 గ్రామాలకు ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 152, అశ్వారావుపేట రెవెన్యూ సర్వేనెంబర్ 911లలో గల భూములకు గతంలో పట్టాదార్ పాస్‌పుస్తకం ఇచ్చిఉన్నారని అన్నారు. అయితే అటవీశాఖ వారు అభ్యంతర పెడుతున్నారని కావున ఈ విషయాన్ని పరిశీలించి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

**దమ్మపేట రూరల్, మే 10 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని స్వస్తిశ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉత్తరాయణం వైశాఖ శుద్ధ పౌర్ణమి 12 వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని 11 తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి స్వామి వారి అభిషేకము, అలంకరణ, హోమములు నిర్వహించడం జరుగుతుందని కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కళ్యాణ మహోత్సవం అనంతరం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని భక్తులకు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

# గ్రామాల్లో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి

**- జిల్లా అధికారులకు మండల స్థాయి నివేదిక**

**కారేపల్లి మే 10 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కు సంబంధించి మండలంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల పరిశీలన గ్రామాల్లో పూర్తయింది .ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించారు.యువతకు స్వయం ఉపాధి కోసం నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందివ్వనున్నారు. ఒక్కొక్క యూనిట్ కి 60 నుండి 100 వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. లబ్ధిదారుడు ఎంచుకున్న యూనిట్ల ననుసరించి రాయితీలు అందివ్వనున్నారు.దీని ప్రకారం, 50,000 వరకు లేదా చిన్న నీటిపారుదల ప్రాజెక్టు అయితే యూనిట్ ఖర్చుకు 100 సబ్సిడీ అందిస్తారు.50,001 నుండి లక్ష వరకు యూనిట్ ఖర్చుకు 90 సబ్సిడీ 10 బ్యాంకు రుణం ఇవ్వనున్నారు. 1,00,001 నుండి 2,00,000 వరకు యూనిట్ ఖర్చుకు 80 సబ్సిడీ 20 బ్యాంకు రుణం లభించనున్నది. 2,00,001 నుండి 4,00,000 వరకు యూనిట్ ఖర్చుకు 70 సబ్సిడీ 30 బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తారు. వ్యవసాయ , వ్యవసాయేతర రంగాలకు సంబంధించిన యూనిట్ లను ప్రోత్సహిస్తారు.. అయితే మండలంలో 1500 మందికి పైగా 4 లక్షల రూపాయల రుణాలకు చేశారు.50,000 రూపు రుణాలకు కేవలం పదిమంది దరఖాస్తులు చేశారు. మండల వ్యాప్తంగా పరిశీలిస్తే 41 గ్రామపంచాయతీ ల నుండి సుమారు 3937 యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీలు2525 496 బీసీలు (ఈ బీసీ)లు 806 మైనార్టీసు107 కన్వర్టెడ్ మైనార్టీస్ ముగ్గురు దరఖాస్తు చేశారు. గత రెండు రోజులుగా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి దరఖాస్తుల పరిశీలన పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా నాలుగు లక్షల కోసం 1500 మంది దరఖాస్తు చేసుకోగా రెండు లక్షలకు సంబంధించి 211 లక్ష లోపు 190,50వేల లోపు పదిమంది దరఖాస్తు చేసుకున్నారు. వీటికి సంబంధించి రెండు రోజులుగా దరఖాస్తుదారుల జాబితాను వాటి వివరాలను పరిశీలించారు. దీనికి సంబంధించి ఎంపీడీవో సురేందర్ ను వివరణ అడగ్గా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలానికి కేటాయించిన యూనిట్ల కనుగుణంగా శుక్రవారం జిల్లా అధికారులకు జాబితాను అందించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలలోపరిశీలన పూర్తిచేసిన జాబితా ప్రకారం ఒకటి ఈస్టు రెండు ప్రకారం తుది జాబితా రూపొందించి పంపామన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌ను కలిసిన ఆలయ కమిటీ


**కామేపల్లి, మే 10 ప్రభాతవార్త :**



కామేపల్లిలో జరుగుతున్న శివాలయం పునర్నిర్మాణ పనులు గురించి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయ క్ ను శనివారం ఆలయ కమిటీ కలిసి వివరించారు.భావితరాలకు ఆధ్యాత్మిక కేంద్రం గా ఉండేందుకు భారీ స్థాయిలో శ్రీ గురు హరి హర క్షేత్రం పునర్నిర్మాణం జరుగుతుందని తెలిపారు.దీంతో మాజీ ఎమ్మెల్యే త్వరలో ఆలయ పనులను పరి శీలిస్తామని సహాయ సహకారాలు అంది స్తామని మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసిం గ్ నాయక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, భక్త మండలి సభ్యులు ఆంగోత్ రమేష్ నాయక్, బైరోజు శ్రీనివా సచారి,పోలోజు పూర్ణాచారి, జక్కుల మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దయానంద్

**తల్లాడ, మే 10, ప్రభాతవార్త**



మండల పరిధిలోని తెలగారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అంజనాపురం మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావు ఇంట్లో నాయకులతో ముచ్చటించారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, అడపా అనిల్, గణేశుల రవి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, తూము నరసింహారావు, వారాల అజయ్ ఉన్నారు.

# వైరా నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామారావు

**వైరా,మే10,ప్రభాతవార్త:**



నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా రామారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సైగా విధులు నిర్వహించిన బదిలీపై వైరా పోలీస స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామారావు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ సిబ్బందికి సహకరించాలని అన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు ఉపాధి హామీ కూలీల సంఘీభావం

**- అమర జవాన్ల ఆత్మ శాంతికి మౌనం**

**కారేపల్లి మే 10 ప్రభాతవార్త :**

ఉగ్రవాదాన్ని అణచడానికి ఆపరేషన్ సింధూర్ ను నిర్వహిస్తున్న భారత సైన్యానికి కారేపల్లి మండలం మాణిక్యారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు శనివారం పనిచేస్తున్న ప్రదేశం వద్ద జాతీయ జెండాలను చేత బట్టుకొని సంఘీభావం ప్రకటించారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోరంట్ల మండలం కల్లి తండా గ్రామానికి చెందిన జవాన్ మురళీ నాయక్, మద్నూర్ మండల కేంద్రం పక్కన మహారాష్ట్ర బార్డర్ దేగ్లూర్ నగరానికి చెందిన జవాన్ సచిన్ యాదవ్ వనంజే లకు నివాళులర్పించి, వారి ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ సీనియర్ మేట్, కారేపల్లి మండల సీనియర్ మేట్ల సంఘం అధ్యక్షుడు భూక్యా లక్ష్మణ్ మాట్లాడుతూ ఉగ్రవాదం హేయమైన చర్య అని, ఉగ్రవాదాన్ని అణచడానికి భారత సైన్యం చేస్తున్న కృషికి సెల్యూట్ చేస్తున్నామన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న వీరులను కన్న తల్లిదండ్రులకు పాదాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీమ్ మేట్లు చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), పోలేపల్లి రవి, భూక్యా కోటయ్య, రమేష్, ప్రసాద్, హర్షు, రాంబాబు, గణేష్, తరుణ్, అశోక్ ,నర్సు, వాల్యా ,సైదా ,వాచ్య , చిన్న వాచ్య ,ధారావత్ పాపా,ఈదర కోటేశ్వర రావు, పోతర్ల నాగయ్య, జయమ్మ, కల్పన, కవిత, లక్ష్మి, పద్మ, రాధ పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా వివాహ వార్షికోత్సవం

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కేలోత్ భాస్కర్ నాయక్, జ్యోతి దంపతులు, పేదలకు అన్నదానం**



**కామేపల్లి,మే 10 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పింజరమడుగు తండాలో మాజీ సర్పంచ్ లు కేలోత్ భాస్కర్ నాయక్ జ్యోతి దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని శనివారం ఘ నంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అదే విధంగా భాస్కర్ నాయక్ దంపతులు పేదలకు అన్నదానం కూడా నిర్వహిం చారు.కాగా మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్,ఆయన సతీమణి మాజీ సర్పంచ్ జ్యోతి లకు పలువురు వివాహ వార్షికోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు దట్టీ కట్టిన హుస్సేన్



**తల్లాడ, మే 10, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీఆర్ఎస్ యువజన విభాగంన నాయకులు, తెలంగాణ ఉద్యమంలో మండలంలో కీలకంగా పనిచేసిన తెలంగాణ వాది షేక్ హుస్సేన్ దట్టీ కట్టి స్వాగతం పలికారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో షేక్ హుస్సేన్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగంతో పాటు జాగృత సంస్థ కార్యకలాపాల్లో కవితతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. హుస్సేన్ స్వగ్రామం తల్లాడ మండలం కుర్నవల్లి కాగా కేటీఆర్‌తో హుస్సేన్ తనది ఈ మండలమేనని చెప్పగా సంతోషించారు.

# పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

### సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు

### -- జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్

బోయినిపల్లి, (ప్రభాత వార్త):

భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్ తెలిపారు. శనివారం



జిల్లాలోని మిడ్ మ్యానేర్ డ్యామ్ లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

# శనిగరం గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి

### -- 33 కెవి లైన్ వేయడం ఆపి వేయాలి

### -- గ్రామస్తుల డిమాండ్

కమలాపూర్, (ప్రభాత వార్త):

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ప్రస్తుతం 11 కెవి లైన్ ఉంది. ఇప్పుడు 33 కెవి లైన్ వేయడానికి పనులు ప్రారంభించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు



ఆందోళన చెందుతూ గ్రామంలో 33 కెవి లైన్ వేయడాన్ని ఆపివేయాలని, గ్రామ చివరి నుండి వేయాలని కోరుతూ కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. గతంలో 11 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్ కు గురైన వారు, అవయవాలను కోల్పోయిన వారు ఉన్నారని, 33 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్‌తో ప్రమాదం మరింత పెరుగుతుందని భయపడుతున్నామని, గ్రామ ప్రజల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. గ్రామ చివరి నుండి 33 కెవి లైన్ వేయించడం ద్వారా గ్రామ ప్రజల భద్రతను కాపాడవచ్చని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు తగు ఆదేశాలు జారీ చేసి, గ్రామ ప్రజల భద్రతను నిర్ధారించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం చెరువు వద్ద పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు శనివారం నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వడదెబ్బ పై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను



గురించి వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్ల త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓఆర్ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

### జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో జరిగిన అవినీతిని సుమోటో స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత విచారణ జరిపించాలి

### -- సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):

జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన అవినీతిని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత సమగ్ర విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 2006 నుండి 2025 వరకు అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, భక్తులు కానుకలు గా ఇచ్చిన కోట్లాది రూపాయలను అయ్యప్ప దేవాలయంలో తామే అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన కోట్లాది రూపాయలను వివిధ రైస్ మిల్లులకు, కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు చెక్కుల రూపకంగా కోట్లాది రూపాయలను అన్యాక్రాంతం చేసినారని, అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్ని తానే అని వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు వారు వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయాన్ని, దేవాలయానికి సంబంధించిన డబ్బును వారి స్వార్థ ప్రయోజనాల కోసం అయ్యప్ప దేవాలయంలోని భాగస్వాములకు అయ్యప్ప స్వాములకు భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూముల పైన ఈడి చేత సమగ్ర విచారణ జరిపించి వివిధ రైస్ మిల్లులకు, కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు వ్యాపారులకు లావాదేవీల ద్వారా జరిపిన డబ్బును తిరిగి అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన డబ్బును భూములను తెలంగాణ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. లేని యెడల జమ్మికుంట పట్టణ ప్రజలను తో పాటు అయ్యప్ప భక్తులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ హెచ్చరించారు.



# ఈ నెల 12న శివాలయంలో భారత సైనికులకు మద్దతుగా విశేష అభిషేకం, కోటి జపం, మహా మృత్యుంజయ జపం

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):

భారత సైనికులకు మద్దతుగా వారి క్షేమం కొరకు ఈనెల 12న సోమవారం జమ్మికుంట పట్టణంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి)శివాలయంలో ఉదయం 9 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి వారు, భక్తుల ఆధ్వర్యంలో 108 లీటర్ల పాలతో, 108 కొబ్బరికాయలతో విశేష అభిషేకం, కోటి జపము, మహా మృత్యుంజయ జపము ప్రారంభం అవుతుందని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.




# జవానులకు మద్దతుగా క్రీడాకారులు

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):

పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడులు చేస్తూ మన దేశాన్ని కాపాడుతున్న జవానులకు మద్దతుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో హాకీ క్రీడాకారులు భారీ ర్యాలీ జరిపారు. హాకీ క్రీడాకారులు హైస్కూల్ గ్రౌండ్ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి మానవహారంగా నిలబడి జవానులకు మద్దతుగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాకీ



అసోసియేషన్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, తిరుపతి, భూసారపు శంకర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, శ్రీధర్, తాళ్లపల్లి రమేష్, హరి ప్రసాద్, పిఈటి రవి కుమార్, సాయి కృష్ణ, విక్రమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివిధ దళాలకు మద్దతుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):

ఆపరేషన్ సింధూర్ లో పోరాడుతున్న మన దేశంలోని త్రివిధ దళాలకు మద్దతుగా భగవదనుగ్రహం కోసం శనివారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ హనుమాన్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అవధానుల భాస్కర శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు, సింధూర ఆకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం యుద్ధం కాదని, ఇది ధర్మం కోసం, దేశ గౌరవం కోసం పోరాటం అని, మన ఐక్యత, మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. పాకిస్తాన్‌కు భారత దేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చేసిందని, భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని, అందుకే మన సైనికులకు శ్రీ హనుమాన్ స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి, మరింత శక్తి అనే యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకలను తుదముట్టించి, భారత దేశం విజయ పతాకనికి దూసుకెళ్లాలని భగవంతుడిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, ఈవో ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, హనుమాన్ దీక్ష పరులు భక్తులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):

సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీసుల దాడి హేయమైన చర్య అని ఆరోపిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం మూల స్తంభం లాంటిదని, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఏపి పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, చిరుకమారి సత్యరాజ్, శ్రీనివాస్, చందు, రమేష్, శ్రీధర్, రాజలింగం, ఎం. కిరణ్, సాగర్, అజీమ్, సాయిలు, ఫహీం, రాజు, రజనీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

*కోల్ బెల్ట్, మే10, ప్రభాతవార్త*

జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు,అసోసియేషన్ల పిలుపుమేరకు ఈనెల 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు కోరారు. సిపిఎం నాయకులు చెన్నూరు రమేష్ ఆధ్వర్యంలో, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందనీ అన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందాని, ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని



ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తున్నారు 12 చట్టబద్ధం చేస్తున్నారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించింది. ఉమ్మడి బేర సారాల హక్కులను తొలగించి వాటిని బి.ఎన్.ఎస్ చట్టం ద్వారా నాన్ బెయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ తుంగలోకి తొక్కుతున్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం, కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులు రూపొందించారు. కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడుల ద్వారా కల్పించి, కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అందుకే నాలుగు లేబర్ కోడులని తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, నాయకులు సిహెచ్ రవికుమార్ రాజేందర్ ఆకుల రవి లతోపాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు ..

# సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని శనివారము ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి విచ్చేసారు. డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పా) పి పి కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛంతో ఆయనకు స్వాగతం పలికారు.ఈ సంధర్భముగా ఎంపీ రఘురామి రెడ్డి డైరక్టర్(పా)తో నూతన బొగ్గు గనుల ప్రారంభం, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సరిపడా డాక్టర్ల నియామకం, ఉద్యోగులకు కావలసిన ఇతర సౌకర్యాల



కల్పనపై , సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా సమీప గ్రామాలలో చేసే రోడ్లు, లైటింగ్ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధముగా యజమాన్యం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి డైరక్టర్(పా) వెంకటేశ్వర్లు ఖమ్మం ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమం ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్లు పీతాంబరరావు, ఎండి.రజాక్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు అందజేయు కార్యక్రమం

*కోల్ బెల్ట్, మే 10, ప్రభాతవార్త*

భూపాలపల్లి జి యం కార్యాలయంలో సింగరేణి సంస్థలో నూతనముగా చేరిన 21మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు . అనంతరం జి యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ - అంకిత భావంతో పనిచేయాలని కోరారు. సంస్థలో చేరుతున్న మీరందరూ క్రమశిక్షణతో పనిచేయాలని కోరడం జరిగింది. మహిళా కార్మికులు భూగర్భ గనులలో విధులు నిర్వహించడానికి సంసిద్ధంగా ఉండాలని సంస్థలో యువ శక్తి పెరుగుతుందని రక్షణ తో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. సంస్థలో చేరిన మొదటి రోజే ఒక నిర్దేశితమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య



సాధనకై పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. కష్టపడితేనే సుఖపడగలమని తెలియజేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే చెడు వ్యసనలకు దూరముగా ఉంటూ కుటుంభ సభ్యులతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మీ యొక్క తల్లి తండ్రుల త్యాగాలను వృధా కానివ్వకుండా క్రమశిక్షణతో ఒకే ఒకె కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే నినాదంతో సీనియర్ ఉద్యోగులతో కలిసిమెలిసి పనిని నేర్చుకుంటూ రక్షాణాతో కూడుకున్న ఉత్పత్తికి పాటుపడాలని కోరారు. అలాగే విధ్యావంతులైన మీరు మీ పనితనాన్ని కనబరుచుతూ నాగాలు వద్దు డ్యూటీయే ముద్దు అనే నినాదాన్ని మదిలో పెట్టుకొని గైర్హాజర్లకు దూరంగా ఉంటూ ఎన్నో ఉన్నత పదవులకోసం శ్రమించాలని జి యం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర ,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ మోహన్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, గుర్తింపు సంఘం నాయకులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ కమిటి మెంబర్ బొడ్డు అశోక్ పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### -ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్తః



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు 51 మంది లబ్దిదారులకు గాను రూ.16లక్షలు విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల కాంగ్రేస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, రాయపూడి నవీన్, మైసా శంకర్, కొత్తపల్లి సుబ్బయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, ఆరెకట్ల గురవయ్య, గుండా బ్రహ్మం, కుక్కల హనుమంతరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఎస్కే.సుభాన్మియా, కడియాల నరేష్, జంగం లక్ష్మీనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ముంద్ర ప్రసాదు, వేగినాటి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ దంపతులు

నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్తః

నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, విజయ దంపతుల కుమార్తె వివాహంను పురస్కరించుకుని శనివారం కోదాడ లోని డేగబాబు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న వివాహ మహోత్సవంకు హాజరైన పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్రెడ్డి, విజయమ్మ దంపతులు హాజరై నూతన వధూవరులు వర్షిణి (శివరంజని), గౌతమ్రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. అలాగే, చెరువుమాధారం గ్రామంలో జరుగుతున్న వివాహ మహోత్సవంకు కందాళ ఉపేందర్రెడ్డి హాజరై నూతన వధూవరులు సంతోష్, శ్రావణిలను ఆశీర్వదించారు. అంతకు ముందు నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు కొడవటిగంటి శివయ్య, నాగసుజాత దంపతుల కుమార్తె హాసిని (హరిప్రియ) పుష్పాలంకరణ వేడుకలకు కందాళ ఉపేందర్రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ మాజీ వైస్చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎస్కే.హుస్సేన్, గొలుసు రవి, ఎండి వాజిద్, అనగాని నర్సింహరావు, కుండా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల జీవన స్థితిగతులు మార్చే పాలనే అసలైన పరిపాలన!!

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్.. తెలంగాణను దోచుకుంది టిఆర్ఎస్**

**ఎమ్మెల్యే జారెను కొనియాడిన డిప్యూటి సిఎం**

**అశ్వారావుపేట నియోజకవర్గ వర్గానికి మిరిన్న ఇందిరమ్మ ఇళ్లు**



అశ్వారావుపేట టౌన్, మే 10 ప్రభాతవార్త:



రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వాలు ఏమైనప్పటికి ప్రజల సంక్షేమం, వారి జీవన స్థితిగతులు మెరుగు పర్చడానికి కావల్సిన పథకాలు ప్రవేశపెట్టడమే అసలైన పరిపాలన అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం అశ్వారావుపేట నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన 5 విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన పామాయిల్ కర్మాగార ఆవరణలో జరిగిన సభలో ఐదు విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపన కార్యక్రమం







నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మన వనరులు మనం సమృద్ధి పరచుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచుకోవచ్చుననే ఆలోచనతో ఆనాడు సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే తెలంగాణ రాష్ట్ర సాధన పేరిట పదేళ్ళు పాలన కొనసాగించిన టిఆర్ఎస్ వేలకోట్ల ఆస్తులను దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పదేళ్ళు విస్మరించారని మరలా అదే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే అదే ఆరోగ్యశ్రీ పథకానికి రూ.5లక్షల నుండి రూ.10లక్షలు పెంచుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పదినెలల కాలంలోనే 57650 ఉద్యోగాలు అందించి వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన ఉచిత కరెంట్, సన్నబియ్యం, గ్యాస్ సబ్సిడీ, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు పదేళ్ళ కాలంలో గత ప్రభుత్వానికి గుర్తు రాలేదా అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 4నెలల్లోనే రూ.25,860కోట్లను రుణమాఫీ చేసిందని అన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు నిరంతర విద్యుత్ అందజేయడం, ప్రతీ ఏడాది రూ.12వేల రైతుబంధు, రైతులకు ఇన్సూరెన్స్ కల్పించిన ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంతో రూ.11వేల కోట్లు వెచ్చించి 90లక్షల కుటుంబాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. అప్పటి ప్రభుత్వానికి ఈ పథకాలు గుర్తురాకపోవడ శోచనీయమని అన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడాలేనట్లు ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో 25ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయబోతున్నామని ఇందులో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గానికి కూడా ఒక పాఠశాల మంజూరి కాబడిందని అన్నారు. ఇందుకు సబంధించిన నిధులు ఇప్పటికే కలెక్టర్‌కు విడుదల చేయడం జరిగిందన్నారు. అతిత ్వరలోనే భూమిపూజ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అప్పుల్లో ఉన్న నెలకు రూ.6500ల కోట్లు అప్పులను తిరిగి వడ్డీలరూపంలో చెల్లిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఈ అంశాన్ని ప్రజలు పరిశీలించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరి కాగా అందులో ఒక్క అశ్వారావుపేట నియోజకవర్గానికే 5 ఉప కేంద్రాలు మంజూరి కావడానికి ముఖ్య కారకుడు స్థానిక శాసనసభ్యులు జారె అని కొనియాడారు. రాష్ట్రంలో మారుమూల నియోజకవర్గం అయినప్పటికి ప్రజలకు పనికివచ్చే సంక్షేమ పథకాలను మంజూరి చేయించడంలో అటు సిఎం వద్దకు, ఇటు ఆయా మంత్రుల వద్దకు నిరంతరం తిరుగుతూ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేసే శాసనసభ్యులు దొరకడం అశ్వారావుపేట నియోజకవర్గానికి అదృష్టమని అన్నారు.

## అశ్వారావుపేట నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి

ఈ సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గానికి అన్ని నియోజకవర్గాలతో పాటుగా 3500ల ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యాయని ఇవికాక మరిన్ని ఇల్లు ఈ నియోజకవర్గానికి అందజేసేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం వెంగళరావు సాగర్ నిర్మాణానికి రూ.42కోట్లను మంజూరి చేయడం జరిగిందని అతి త్వరలోనే ఆ పనులు ప్రారంభమౌతాయని అన్నారు. భ్రష్టు పట్టిన, లోప భూఇష్టంగా ఉన్న ధరణి పథకానికి స్వస్థి చెప్పి ప్రతిష్మాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇందుకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని కూడా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అన్ని అమలు చేస్తున్నామని ప్రజలు ఇది గుర్తెరగాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో తయారు చేసిన వీడియో విజువల్స్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.

అనంతరం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమార్థం అవసరమైన పథకాలను, నిధులను అడిగిన వెంటనే నియోజకవర్గాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు మంజూరి చేసిన గౌరవ ముఖ్యమంత్రి, అన్ని శాఖల మంత్రులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. శాసనసభ్యునిగా ఎన్నికైన అనతికాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్తున్నానని ప్రజల సహకారార్థం మరింత ముందుకు వెళ్ళేందుకు ఆశీర్వదించాలని కోరారు. వ్యవసాయ కళాశాలలోని హెలాఫ్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన డిప్యూటి సిఎం ఆహ్వాన కార్యక్రమం నుండి పామాయిల్ ఫ్యాక్టరీలో జరిగిన సమావేశం అనంతరం భోజన ఏర్పాట్లును స్థానిక కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ స్వీయ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురామరెడ్డి, కలెక్టర్ జితేష్‌వి పాటిల్, ఐటిడిఎ పిఓ రాహుల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, రామ్‌దాస్ నాయక్, ఇరిగేషన్ ఛైర్మన్ మువ్వా విజయబాబు, ఎస్‌పి రోహిత్ రాజు ఐపిఎస్, ట్రాన్స్‌కో ఎజిఎం గౌతమ్ రెడ్డితో పాటు జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.